మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 31.5.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 336 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-47. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 8-16 వరకు. నక్షత్రం: పుష్యమి రాత్రి 9-07 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-57 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-41 నుంచి ఉదయం 7-22 వరకు. అమృతకాలం: పగలు 2-48 నుంచి సాయంత్రం 4-23 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## 4 రోజులు వర్షాలు!



2 రాష్ర్టాల్లో భారీగా పడే చాన్స్
బంగాళాఖాతంలో అల్పపీడనం
వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్
రాష్ట్రంలో తగ్గిన ఉష్ణోగ్రతలు

> 2

## రెండేండ్లలో వెయ్యికిపైగా స్కూళ్ల మూత



రాష్ట్రంలో 1,980 స్కూళ్లల్లో జీరో అడ్మిషన్లు
ఏటేటా మూతబడుతున్న సర్కారు బడులు


> 9






# ఆర్థికం అధోగతి

దేశాభివృద్ధికి గీటురాయిగా పరిగణించే జీడీపీ వృద్ధి ఢమాల్



నాలుగేండ్ల కనిష్ఠానికి పతనమైన స్థూల జాతీయోత్పత్తి వృద్ధి
2024-25 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతమే
కరోనా సంక్షోభం తర్వాత ఈ స్థాయిలో దిగజారడం తొలిసారి
పండుకున్న తయారీ రంగం.. నీరసించిపోయిన మైనింగ్, నిర్మాణం
రియల్ ఎస్టేట్ ఢమాల్.. సేవారంగంలో ఆవరించిన నిస్తేజం
ఆర్థిక వ్యవస్థకు కీలకమైన అన్ని రంగాల పరిస్థితీ నిరాశాజనకమే
కేంద్ర అధికారిక ఎన్ఎస్ఓ గణాంకాల్లో వెల్లడైన నిజాలు

| | |
|---|---|
| **6.5%** 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధిరేటు | **2.7%** నిరుడితో పోలిస్తే వృద్ధిరేటులో క్షీణత |
| **7.8%** తయారీ రంగంలో క్షీణత | **3.1%** రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ రంగాల్లో క్షీణత |

జపాన్‌ను దాటేసి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామన్నారు.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అంటూ ఊదరగొట్టారు. 11 ఏండ్లపాలనలో మా అభివృద్ధిని చూశారా? అంటూ జబ్బలు చరుచుకొన్నారు. అయితే, ఎన్డీయే సర్కారు పాలనా ప్రతిభ ఏపాటిదో అసలు బండారం బయటపడింది.'మేకిన్ ఇండియా'ను 'జోకిన్ ఇండియా'గా మార్చిన వైనమేంటో తేటతెల్లమైంది. ఫలితం.. దేశ ఆర్థికాభివృద్ధికి అద్దంపట్టే స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు నాలుగేండ్ల కనిష్ఠానికి పతనమయ్యింది.

> 12

# మా తెలంగాణ అద్భుతం

## రండి.. పెట్టుబడులు పెట్టండి

అభివృద్ధికి రోల్ మాడల్ మా రాష్ట్రం
పరిశ్రమలకు దన్నుగా టీఎస్ ఐపాస్
సంపద సృష్టి, సమాన పంపిణీలో ఫస్ట్
తలసరి ఆదాయంలో దేశంలోనే టాప్
కాళేశ్వరం చైనా త్రీ గోర్జెస్‌తో సమానం
భగీరథతో దేశంలోనే తొలిసారిగా కోటి ఇండ్లకు సురక్షిత తాగునీరు
గ్లోబల్ టెక్ హబ్‌గా హైదరాబాద్
ఇది బీఆర్ఎస్ సాధించిన విజయం
దేశ విదేశాలకు తెలంగాణ ఆదర్శం
లండన్ బ్రిడ్జ్ ఇండియా వీక్-2025 సదస్సులో కేటీఆర్ కీలకోపన్యాసం
బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రగతిని ఆవిష్కరించిన కేటీఆర్




కేసీఆర్ పాలనలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, అమలు చేసిన వినూత్న విధానాలతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగింది. అపారమైన అవకాశాలను అందించే తెలంగాణ.. తమ కలలను నిజం చేసుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ లైట్ హౌస్ లాంటిది. ఇండియాలో పెట్టుబడులు పెట్టండి.. అందులో ప్రగతిశీల రాష్ట్రమైన తెలంగాణను ఫస్ట్ చాయిస్‌గా ఎంచుకోండి.

-లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్-2025 సదస్సులో కేటీఆర్

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రవాస భారతీయులను, వివిధ దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రభావశీలురకు విజ్ఞప్తి చేశారు. ప్రగతిశీల రాష్ట్రమైన తెలంగాణను పెట్టుబడులు పెట్టేందుకు ఫస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలని కోరారు. అపార అవకాశాలను అందించడంతో పాటు కలల్ని నిజం చేసుకోవాలనుకునే ప్రతిఒక్కరికీ తెలంగాణ 'లైట్‌హౌస్' లాంటిదని అభివర్ణించారు. ఇండియాతో పాటు ప్రపంచానికే తెలంగాణ దిక్సూచి అన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్-2025లో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం

> 2వ పేజీలో

**డాలస్‌కు పోటెత్తనున్న యువకెరటాలు.. రేపే రజతోత్సవ సభ**



## 'మిస్' బిహేవ్ చేసింది ఆ ఇద్దరేనా?

*మ్యాగీతో అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరి ఆనవాళ్ల గుర్తింపు!*
*దర్యాప్తు అధికారులకు చిక్కిన సీసీ టీవీ రికార్డెడ్ ఫుటేజీ*
*వారు ముఖ్యనేతకు సన్నిహితంగా మెలిగే నాయకులేనని ప్రచారం*
*నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన విచారణ బృందం*
*వివరణ కోరిన మీడియాపై ఈవెంట్ అధికారి బూతులు*

*హైదరాబాద్, మే 30(నమస్తే తెలంగాణ): చౌమహల్లా ప్యాలెస్‌లో జరిగిన విందులో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ పట్ల అతిగా ప్రవర్తించిన అతిథుల గుట్టు దొరికినట్టు తెలిసింది. కాంగ్రెస్ యువ నేతల ఆనవాళ్లను విచారణ కమిటీ గుర్తించినట్టు సమాచారం. వారిద్దరూ ముఖ్యనేతకు సన్నిహితులుగా ఉండటంతో వారి*

> 12వ పేజీలో

# తెలంగాణ మెడపై బనకచర్ల కత్తి

**తెలంగాణను ఎండబెట్టి గోదారిని కొల్లగొట్టి! 8**

అనుకున్నదే జరుగుతున్నది.. తెలంగాణ వైపునకు జలఖడ్గం దూసుకువస్తున్నది.. కృష్ణా జలాల్లో దశాబ్దాల అన్యాయం సరికాకముందే గోదావరిలోనూ ఆశలు గల్లంతవుతున్నాయి. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నట్టు.. రెండేండ్లుగా అరకొర సాగునీటితో అరిగోస పడుతున్న తెలంగాణ రైతాంగం మెడపై కత్తి వేలాడుతున్నది. కావేరి నది రూపంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం.. బనకచర్ల రూపంలో చంద్రబాబు.. ప్రాణహిత జలాలకు వేసిన గాలంలో తెలంగాణ విలవిలలాడబోతున్నది. పదేండ్లపాటు కనీసం తెలంగాణపై విషం చిమ్మే యోచన చేసేందుకు కూడా జంకిన వాళ్లు ఇప్పుడు హైదరాబాద్ వేదికగానే గోదావరి జలాలను తన్నుకుపోయే ప్రాజెక్టులకు జీవం పోసేందుకు సిద్ధమయ్యారు.

గత కొంతకాలంగా కేంద్రం ఆడుతున్న కావేరి డ్రామాకు, బనకచర్ల పేరుతో చంద్రబాబు కూడా తోడై చారిత్రక అన్యాయానికి సిద్ధమవుతున్నారంటూ 'నమస్తే తెలంగాణ' వరుస కథనాలతో హెచ్చరిస్తూనే ఉన్నది. దానినే నిజం చేస్తూ ఇటీవల చంద్రబాబు ఢిల్లీలో బనకచర్ల గుట్టును విప్పగా... ఇప్పుడు కేంద్రం వచ్చే నెల 24న గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై సమావేశాన్ని ఖరారు చేసింది.

**వచ్చే నెల 24న గోదావరి-కావేరి అనుసంధానంపై కేంద్రం భేటీ**
**హైదరాబాదే వేదిక.. ఇదే చివరి సమావేశమన్న అధికారవర్గాలు**
**ఇన్‌టేక్ పాయింట్ వెల్లడించకుండా ఒప్పందానికి మనపై ఒత్తిడి**
**అంచెలంచెలుగా కుట్రలు అమలు చేస్తున్న మోదీ-బాబు ద్వయం**
**ముందుగా 80 వేల కోట్ల బనకచర్లను తెరపైకి తెచ్చిన బాబు**
**రెండు రోజుల క్రితమే 6 రాష్ర్టాలకు లేఖ పంపిన ఎన్‌డబ్ల్యూడీఏ**
**అనుభవంలోకి వస్తున్న 'నమస్తే తెలంగాణ' హెచ్చరిక కథనాలు**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మే 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జలసౌధలో జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) నిర్వహిస్తున్న సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ సహా ఆరు రాష్ర్టాలకు రెండు రోజుల క్రితం అధికారిక సమాచారం చేరింది. తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న దరిమిలా అనుసంధాన ప్రాజెక్టుపై ఇదే చివరి సమావేశంగా అధికారికవర్గాలే అభివర్ణిస్తున్నాయి. రెండేండ్లుగా రాజకీయ నాటకంతో మేడిగడ్డను ఎండబెడుతున్న రేవంత్‌రెడ్డి సర్కారు.. మోదీ-చంద్రబాబు ద్వయం కుట్రల్ని ఛేదించి తెలంగాణ

> 10వ పేజీలో

## మోదీ-బాబు డ్రామాలో మన హక్కులు హుళక్కి!



పోలవరంలోనీటి నిల్వకు పన్నాగాలు
ఒప్పందంలో ఛత్తీస్‌గఢ్‌కు 1.5 టీఎంసీ, ఒడిశాకు 5 టీఎంసీల లిఫ్టుకు అనుమతి
ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినందున తెలంగాణకు కూడా ఎత్తిపోసుకునే హక్కు
ముంపు అధ్యయనాన్ని తేల్చకుండా మన రాష్ట్రంపై మోదీ సర్కారు వివక్ష
కృష్ణాలో బచావత్ ఇచ్చిన 45 టీఎంసీలపై తెలంగాణకు సంపూర్ణ హక్కులు
ప్రేక్షకపాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ సర్కారు

> 10

• **జాబితాలో పేరు మాయం**



## ఇందిరమ్మ ఇల్లు రాదని నిరుపేద ఆత్మహత్య



నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం
చేతిపై రాసుకొని ఉరేసుకున్న దొడ్డి అశోక్
మృతదేహంతో పంచాయతీ వద్ద ఆందోళన
రంగారెడ్డి జిల్లా చింతపట్లలో విషాదం

**ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆ నిరుపేద మనస్తాపం చెందాడు. తొలుత జాబితాలో ఉన్న పేరు ఆ తర్వాత ఎందుకు మాయమైందని మథన పడ్డాడు. దీనికి కాంగ్రెస్ నాయకులే కారణమని భావించాడు. 'ఇందిరమ్మ ఇల్లు గురించి నా చావుకు కారణం కాంగ్రెస్ నాయకులే' అన్న సూసైడ్ నోట్ తన చేతిపై రాసుకొని ఆ తర్వాత ఉరేసుకుని తనువు చాలించాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.**

> 11

**ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల్లో సాధ్యం కాదు**

అందుకే ఇసుక ఉచితంగా పంపిణీ
డ్వాక్రా గ్రూపులు, బ్యాంకుల్లో లబ్ధిదారులు అప్పు తీసుకోవచ్చు
కాంగ్రెస్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

> 11



## రాజన్న కోడెల మృత్యుఘోష

ఎనిమిది కోడెల మృత్యువాత
గుట్టుచప్పుడు కాకుండా మూలవాగులో ఖననం

> 11






## పట్టువీడని మిస్టర్ 10%

పనులు కాదు.. కమీషనే ముఖ్యం
కొలిక్కిరాని కేబుల్ పంచాయితీ
జూబ్లీ బస్‌స్టేషన్‌లో పనులు కష్టమే
కాంట్రాక్టర్‌తో కుదరని ఒప్పందం
తలలు పట్టుకుంటున్న అధికారులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 30(నమస్తే తెలంగాణ): 'మిస్టర్ టెన్ పర్సెంట్' పట్టువీడటం లేదు. తన కమీషన్ తనకు రావలసిందేనని, లేకుంటే కేబుల్ ముచ్చటే వద్దని అధికారులకు తేల్చి చెప్పడంతో ఎస్పీడీసీఎల్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే కుదుర్చుకున్న పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లతో మాట్లాడి వారే కేబుల్ సమకూర్చుకునేలా ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం మాత్రం

> 2వ పేజీలో

## హిమాచల్ ప్రాజెక్టులపై ఉబలాటమేల?

అవినీతి జరిగినట్టు ఆధారాలున్నయి
త్వరలోనే వాటిని బయట పెడుతం
మోసర్ బేర్, ఎన్టీపీసీ వదిలేసినా ఆ పవర్ ప్రాజెక్టుపై ఒప్పందం దేనికో?
అనువుగాని ఆ ప్రాజెక్టు తుగ్లక్ చర్య
తెలంగాణ దివాలా తీసింది అనడం చెవిలో పువ్వు పెట్టినట్టు కాదా?
రెండు కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న మతలబు ఏమిటో?
ఢిల్లీ కాంగ్రెస్ చెప్తదా? గల్లీ కాంగ్రెసా?
అప్పు పుట్టడం లేదంటున్న వారికి 6,200 కోట్లు ఎక్కన్నుంచి వస్తయి?
మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడం చేతకాని అసమర్థ రేవంత్ సర్కారు.. హిమాచల్ ప్రదేశ్‌లో హైడల్ పవర్ ప్రాజెక్టు కోసం ఉబలాటపడటం దేనికో! అనువుగాని ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత ఆరాటమో! ఆ ప్రాజెక్టుల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. త్వరలోనే కాంగ్రెస్ అవినీతి బండారాన్ని పూర్తి ఆధారాలతో బయట పెడుతా.
- హరీశ్

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): అతి పెద్ద కంపెనీ మోసర్‌బేర్, కేంద్ర సంస్థ ఎన్‌టీపీసీలే సాధ్యం కాదని వదిలించుకున్న హిమాచల్ ప్రదేశ్ హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డికి అంత ఉబలాటం ఎందుకని, దీనిని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉన్నదని మాజీమంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, దీనికి సంబంధించిన నిర్దిష్ట సమాచారం తమ వద్ద ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ అవినీతిని త్వరలోనే పూర్తి ఆధారాలతో

> 10వ పేజీలో

• **వడ్ల బోనస్ ఎప్పుడిస్తరు సారూ..?**



వడ్ల బోనస్ డబ్బులు ఎప్పుడిస్తారంటూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారిని నిలదీస్తున్న మహిళా రైతు సోమలక్ష్మి

## సన్నాలకు బోనసేది?

ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు
రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు
ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు
ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న విత్తన కంపెనీలు
రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి

> 3